పెన్ పవర్
గుంటూరు | బాపట్ల | పల్నాడు

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ తుషార్ దూడి



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 11**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ వ్యక్తిగత పర్యటన నిమిత్తం శుక్రవారం బాపట్ల జిల్లాలోని వాడరేవుకు విచ్చేసినారు. వాడరేవులోని ఐటీసీ గెస్ట్ హౌస్ వద్ద జిల్లా ఎస్పీ తుషార్ దూడి గవర్నర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సాదరంగా ఆహ్వానం పలికినారు. అనంతరం జిల్లాలోని పరిస్థితులు శాంతిభద్రతల అంశాలు, తదితర విషయాల గురించి కూలంకషంగా చర్చించుకున్నారు.

## పేరలి,కప్పలవారిపాలెం గ్రామస్తుల 27 ఏళ్ల కల నెరవేరబోతుందని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ రాజు





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 11:**

కర్లపాలెం మండలం పేరలి కప్పలవారిపాలెం నల్లమడ డ్రైన్ పై ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం నిధులు రూ.14 కోట్ల 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నూతన బ్రిడ్జి శంకుస్థాపన కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ తో కలిసి బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని భూమి పూజ చేసి, శిలాఫలకం ఆవిష్కరించారు. ముందుగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు కి, ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ గార్లకు గ్రామస్తులు అడుగు అడుగున పూలతో ఘన స్వాగతం



పలికారు.మహిళలు హారతులు పట్టారు.యువత టపాసులు కాల్చుతూ మంగళ వాయిద్యాలతో శిలాఫలకం వద్దకు తోడ్కొని వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన రెడ్డి , కర్లపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతి రాష్ట్ర రైతు ఉపాధ్యక్షుడు టిడిపి సీనియర్ నాయకులు పమిడి భాస్కరరావు జిల్లా ఉపాధ్యక్షుడు నక్కల వెంకటస్వామి డాక్టర్ బాలకృష్ణ మూర్తి టిడిపి సీనియర్ నాయకులు బుల్లియ కర్లపాలెం టిడిపి పార్టీ అధ్యక్షుడు మాజీ ఎంపీటీసీ షేక్ బాజీ, వసంత్ రెడ్డి జడ్పిటిసి వేణుగోపాల్ రెడ్డి చీరాల శ్రీనివాస్ రెడ్డి పేరలి కప్పల వారి పాలెం సమ్మెటవారిపాలెం పిన్ని బోయినవారిపాలెం గ్రామ పెద్దలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను వసూలులో అద్దంకి మున్సిపాలిటీకి రెండవ స్థానం

### ఫలించిన కమిషనర్ రవీంద్ర ప్రణాళిక

### అవార్డును అందుకున్న మున్సిపల్ కమిషనర్ రవీంద్ర

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 11 :**



అద్దంకి: బాపట్ల జిల్లా అద్దంకి లో సమిష్టి కృషి ఫలించింది. మున్సిపల్ కమిషనర్ రవీంద్ర, రెవెన్యూ సిబ్బంది, కేవలం అక్కడ ఉన్న 10 సచివాలయాల సిబ్బంది కలిసి అద్భుత విజయాన్ని సాధించారు.పురపాలక సంఘ అభివృద్ధికి అవసరమైన పన్నుల వసూలులో అద్దంకి పురపాలక సంఘం రాష్ట్రంలో రెండో స్థానం, జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది.

**ఫలించిన కమిషనర్ రవీంద్ర ప్రణాళిక....**

మున్సిపాలిటీ అభివృద్ధికి కీలమైంది పన్నుల వసూలు. మార్చి నెల వస్తుందంటే ప్రతి మున్సిపాలిటీలో అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతాయి. మార్చి నెలఖారు చేరువౌతున్న కొద్దీ అనుకున్న లక్ష్యం సాధ్యమౌతుందా.. లేదా అని ప్రతి క్షణం ఆందోళన చెందుతారు. అయితే ఇందుకు అతీతంగా అద్దంకి మున్సిపల్ కమిషనర్గా గత ఏడాది బాధ్యతలు స్వీకరించిన రవీంద్ర ప్రణాళిక బద్దంగా వ్యవహరించారు. రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బందితో పలు మార్లు సమావేశాలు ఏర్పాటు చేసి మెండి బకాయి దారులను నేరుగా కలిసి, పన్నులు చెల్లించాలని విజ్ఞప్తి చేయాలని సూచించారు.దీంతో అనేక మంది ఆస్తి పన్ను బకాయి దారులు పన్నులు చెల్లించారు. అప్పటికీ చెల్లించని వారికి నోటీసులు జారీ చేశారు. ఈ క్రమంలోనే మార్చి చివరిలో ప్రభుత్వం ఇచ్చిన పన్నులపై వడ్డీ మాఫీ కూడా కలసి వచ్చింది. ఈ అంశాన్ని పూర్తిగా ప్రజల్లోకి వెళ్లేలా ప్రచారం చేయించారు. దీంతో ప్రజల నుంచి కదలిక వచ్చింది. మార్చి 31తేదీ ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి అద్దంకి మున్సిపాలిటీ పరిధిలో కొత్త రికార్డు సృష్టించారు. మొత్తం పన్నులు వసూలుకు రూ. 5.12 కోట్లు కాగా , 4.29 కోట్లు వసూలు చేశారు. ఇది 83.80 శాతానికి సమానం.

**కమిషనర్ రవీంద్రకు అభినందనలు....**

పురపాలక సంఘంగా ఆవిర్భవించిన పదేళ్ల నుంచి అటు ఉమ్మడి జిల్లాలో, ఇటు బాపట్ల జిల్లాలో అద్దంకి అగ్రభాగంగా నిలుస్తోంది. జిల్లాలోని నాలుగు పురపాలక సంఘాల పరిధిలో తక్కువ సచివాలయాలు(10) కలిగినప్పటికీ చురుకైన సిబ్బంది పనితీరు కారణంగానే అనుకున్న లక్ష్యాలు సాధించటం విశేషం. ఈ క్రమంలో గురువారం విజయవాడలో జరిగిన వర్క్షాప్లో అద్దంకి మున్సిపల్ కమిషనర్ రవీంద్ర మున్సిపల్ అడ్మిని స్ట్రేషన్ డైరెక్టర్ సంపత్, సెక్రటరీ సురేష్ నుంచి అవార్డు అందుకున్నారు. నగదు అవార్డుతో పాటు మెమొంటో, సర్టిఫికేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీంద్రకు పలువురు అభినందనలు తెలిపారు.

# ప్రైవేటు స్కూల్స్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

## విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

### జ్యోతిరావు పూలే ఆదర్శంగా రాష్ట్రంలో కస్తూర్బా బాలికా విద్యాలయాలు

### అద్దంకి నియోజకవర్గ పరిధిలో 3 కోట్లతో రెండు విద్యాలయాల నిర్మాణం

### బాలికల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది

### వైసీపీ ప్రభుత్వ చర్యలతో 12,000 మందిపైగా పాఠశాల విద్యకు దూరం



**పెన్ పవర్, ఏప్రిల్ 11,అద్దంకి**

దశాబ్దాల క్రితమే మహిళల విద్య కొరకు అలుపెరగని పోరాటం చేసిన జ్యోతీరావు పూలే, సావిత్రీబాయిల ఆదర్శంగా రాష్ట్ర వ్యాప్తంగా కస్తూర్భా గాంధీ బాలికా విద్యాలయాలను ఏర్పాటు చేస్తున్నామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని మండల కేంద్రమైన బల్లికురవ, సంతమాగులూరు మండలంలోని ఏల్చూరు గ్రామా లలో కస్తూర్భా గాంధీ బాలికా విద్యాలయాలలోని అదనపు తరగతి గదులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి రవికుమార్ మాట్లాడుతూ అద్దంకి నియోజకవర్గ పరిధిలో సుమారు 3 కోట్లరూపాయలతో రెండు బాలికల విద్యాలయాను నిర్మిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బాలికల విద్య పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్లు స్పష్టం చేశారు. ఆరు నెలల వ్యవధిలోనే విద్యాలయాల నిర్మాణాలను పూర్తి చేసి విద్యార్థినిలకు అందుబాటులోకి తీసుకు వస్తామని మంత్రి ప్రకటించారు. రాష్ట్రంలో పాఠశాల విద్యకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వం విద్యను పేదలకు దూరం చేయడమే కాకుండా నిధుల దుర్వినియోగానికి పాల్పడిందని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో కస్తూర్భా విద్యాలయాల్లో కనీస సౌకర్యాలు లేక విద్యార్థినిలు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. అదే విధంగా వైసీపీ ప్రభుత్వం దాదాపు 12,000 మంది పైగా విద్యార్థులు పాఠశాల విద్యకు దూరమై, డ్రాపవుట్స్ గా మిగిలారని మంత్రి గొట్టిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాధమిక హక్కు అయిన విద్యను అందరికీ అందించే లక్ష్యంతో మంత్రి నారా లోకేష్ ప్రణాళికలు రూపొందించారని వివరించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలల కు ధీటుగా అభివృద్ధి చేసేందుకు మంత్రి లోకేష్ నిధులు మంజూరు చేస్తున్నారని వివరించారు. అదే విధంగా దాతల సహకారంతో కస్తూర్భా విద్యాలయాల బాలికలకు నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు గొట్టిపాటి వెల్లడించారు.



**రైతులకు వ్యవసాయ పనిముట్ల పంపిణీ**

రాయితీ వ్యవసాయ పనిముట్లతో అన్నదాతకు ఆర్థిక చేయూత లభిస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. బాపట్ల జిల్లా బల్లికురవ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నాడు ప్రజా వేదిక నిర్వహించిన మంత్రి రవికుమార్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజా వేదిక ద్వారా వచ్చిన విజ్ఞప్తులను వెంటనే పరిష్కరించాలని, అక్కడికక్కడే సంబంధిత అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. స్థానిక రైతులకు వ్యవసాయ పరికరాలను మంత్రి గొట్టిపాటి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు ఎంతో ఉపయుక్తమైన ఆదరణ పథకాన్ని రద్దు చేసిందని గుర్తు చేశారు. ఉపాధి హామీ చట్టంలోనూ అవినీతికి పాల్పడిన వైసీపీ నేతలు పేదల నోళు కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ఆదరణ పథకాన్ని పునరుద్ధరించిందన్నారు. అదే విధంగా ఉపాధి హామీ చట్టాన్నీపటిష్టంగా అమలు చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులతో పాటు మండల అధికారులు విద్యాశాఖ అధికారి వేమవరపు కోటేశ్వరరావు, పాఠశాల ప్రత్యేక అధికారి శ్రీలక్ష్మి,రెండవ విద్యాశాఖ అధికారి దినేష్, కూటమి నేతలు మండల పరిషత్ అధ్యక్షులు ఎనువర్ల ఎల్లమంద, మాజీ అధ్యక్షులు సన్నెబోయిన ఏడుకొండలు, ఏఎంసీ చైర్మన్ తేలప్రోలు రమేష్, అట్లా పెద్ద వెంకటరెడ్డి, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు సన్నె బోయిన గురుబ్రహ్మం , దుద్యాల గాలయ్య, అనంతవరపు దేవదానం (దేవా ) కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.









## రహదారి సర్వీస్ రోడ్డు ప్రక్కన అగ్రిప్రమాదం



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 11**

చిలకలూరిపేట : యడ్లపాడు మండల కేంద్రమైన వద్ద 16వ నెంబర్ జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు ప్రక్కన శుక్రవారం ఆగిప్రమాదం చోటుచేసుకొన్నది. దాదాపు పావు కిలోమీటర్ పొడవునా తగలబడుతూ మంటలు ఇళ్ళవద్దకు చేరుకోవడంతో ఇళ్ల వారు చిలకలూరిపేట అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఈలోగా దట్టమైన పొగ, సెగలతో జాతీయ రహదారిపై ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందికి గురైనారు. సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన టీమ్ లీడర్ ఎస్. వెంకయ్య , సిబ్బంది అగ్నిమాపక వాహనంతో ప్రమాదస్థలం వద్దకు వచ్చి మంటలను అదుపు చేశారు. దాంతో ప్రయాణీకులు సమీప ఇళ్ల వారు పెను ప్రమాదం తప్పిందని స్థిమిత పడ్డారు. గ్రామంలో లోని వారు వేసే చెత్త, తదితర పదార్థాలతో నిండిపోయిన ఈ ప్రదేశంలో ఆకతాయిలు చేసిన పనిగా భావిస్తున్నారు.

## పూల తోటలను, పండ్ల తోటలను పరిశీలించిన జాయింట్ కమిషనర్



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 11**

చిలకలూరిపేట : ఎడ్లపాడు మండల పరిధిలోని కొండవీడు గ్రామంలో ఈరోజు డిప్యూటీ సీఎం ఆఫీస్ నుండి ప్లాంటేషన్ జాయింట్ కమిషనర్ శివరామ ప్రసాద్ గ్రామంలోని పూల తోటలను, పండ్ల తోటలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఏ పి డి హీరా లాల్, ప్లాంటేషన్ సూపర్వైజర్ శిరీష, ఏపీఓ సుందర్ రావు, జేఈ వీరయ్య మరియు గ్రామ రైతులు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## గొప్ప సామాజిక ఉద్యమకర్త జ్యోతిరావు పూలే



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 11:**

మహనీయులను స్మరిద్దాం వారి ఆశయ సాధనకు కృషి చేద్దాం అని కర్లపాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇనకొల్లు పోలీసు రావు అన్నారు. శుక్రవారం జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా అని చిత్రపటానికి పూలమాలవేసి వారి ఆశయ సాధన కృషి చేద్దాం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూభారతదేశం యొక్క ఆనాటి సామాజిక రుగ్మత అయిన అస్పృశ్యత, అసమానత నుండి సమ సమాజ స్థాపనకు నాంది పలికిన ప్రముఖ వ్యక్తుల్లో జ్యోతిరావు పూలే ఒకరు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులుఎం ఇందుమతి, డి ఎల్ ప్రసన్న లక్ష్మి, సబీనా, శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## గార్డ్స్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 11 :**

జ్ఞనేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో శుక్రవారం ఆ సంస్థ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి కార్యక్రమం జరిగింది. తొలుత పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రముఖ సాహితీ వేత్తలు, డా.పీవీ.సుబ్బారావు, డా.దార్ల బుజ్జిబాబు పాల్గొని మాట్లాడారు. జ్యోతిరావు పూలే సమాజానికి చేసిన సేవలను వివరించారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు గేరా యాకోబు, కార్యదర్శి పొనుగుబాటి బుల్లిబాబు, సభ్యులు నలమాల దానయ్య, జెర్రిపోతుల బుల్లిబాబు, నలమాల దానయ్య, వడ్లన చంద్రం, తో పాటు టిడిపి నాయకులు కొత్త కోటేశ్వరరావు, న్యాయవాది ఇనగంటి శివ నాగరాజు, షేక్ భాష ,షేక్ బాజీ, తదితరులున్నారు.




# మహాత్మా జ్యోతిబా పూలే సమాజానికి అందించిన సేవలు మరువలేనివి..

### అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్..

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 11:**

బమహాత్మా జ్యోతి బా పూలే 199 వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం బాపట్ల జనసేన కార్యాలయంలో అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు జనసేన నాయకులు, విన్నకోట సురేష్, ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి, పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. అదే విధంగా బాపట్ల జనసేన నాయకులు జ్యోతిబా పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజానికి పూలే అందించిన సేవలు ఎనలేనివని మహారాష్ట్రలో జన్మించిన కుల వ్యతిరేక కార్యకర్త, రచయిత, ఆలోచనా పరుడు సామాజిక సంస్కర్త జ్యోతిబా పూలే అని పేర్కొన్నారు. అదే విధంగా భారతదేశంలో సామాజిక మార్పును పెంపొందించడంలో ఆయన చేసిన కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. ఆయన జయంతి రోజైన నేడు దేశ పౌరులు బహుముఖ ప్రజ్ఞాశాలైన సామాజిక సంస్కర్త గురించి ప్రతి ఒక్కరూ తెల్సుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అంతేగాక జ్యోతిబా పూలే భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళల విద్య కోసం విశేష కృషి చేశారని చెప్పారు. పూలే సమాజానికి చేసిన సేవలను గుర్తుంచుకుని సామాజిక సంస్కర్తగా ఆయన కాలంలో ఎదుర్కొన్న ఇబ్బందులు చేసిన త్యాగాలను కూడా మనం పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.



ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడి సామాజిక చైతన్యం కలిగించిన పూలే బడుగు జీవుల ఆశాజ్యోతి అని పూలేకి ఆనాటి సమాజంలో ఎన్నో ఇబ్బందులు ఎదురైనప్పటికీ మొక్కవోని దీక్షతో శ్రామిక జీవుల పక్షాన నిలబడే ధైర్యశాలి అని సమాజంలో సామాన్యులకు విద్య చేరువైంది అంటే ఆనాడు పూలే కృషి అన్నారు. సత్యశోధక సమాజం ద్వారా సమాజంలో



చాలా మార్పు తీసుకురావడానికి కృషి చేశారు. ముఖ్యంగా బాలికల విద్య కోసం గట్టిగా కృషి చేశారు. 1873లో కుల వ్యవస్థ వల్ల కలిగే సామాజిక ఆర్థిక అసమానతలను తిప్పికొట్టడానికి సత్యశోధక్ సమాజ్ ("సత్యశోధక్ సమాజ్") అనే సంస్కరణ సంఘాన్ని పూలే స్థాపించారని అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ ఈసందర్భంగా గుర్తు చేశారు. పూలే బాల్య వివాహాలను వ్యతిరేకించడం తోపాటు వితంతు పునర్వివాహం చేసుకునే హక్కును సమర్థించారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల అధ్యక్షుడు గోట్టిపాటి శ్రీకృష్ణ, బాపట్ల నియోజకవర్గ జనసైనికులు పసుపులేటి మహేష్, విష్ణుమొలకల చంద్రమోహన్, సంగీత ఏసోబు, అంకిరెడ్డి అనూష్, కంచర్లపల్లి నరేంద్ర, దండుప్రోలు కిషోర్, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 52 శాతం రిజర్వేషన్ కల్పించాలి

### బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సేకుబోయిన డిమాండ్




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,మచిలీపట్నం,ఏప్రిల్, 11:**

జనాభా ప్రాతిపదికను ఆధారంగా చేసుకుని బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సేకుబోయిన సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. శుక్రవారం బీఎస్పీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ధర్నా చౌక్ లో పార్టీ మరియు బిసి నాయకులతో కలిసి బీసీ సమరభేరి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సేకుబోయిన సుబ్రమణ్యం మాట్లాడుతూ 15 శాతం ఉన్న ఓసీలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించి 52 శాతం ఉన్న బీసీలకు 27 శాతం మాత్రమే రిజర్వేషన్లు కల్పించడం వారి అభివృద్ధిని అడ్డుకోవడమే అని అన్నారు. బీఎస్పీ కృష్ణాజిల్లా శాఖ అధ్యక్షులు గుంటూరు నాగేశ్వరరావు మాట్లాడుతూ బీసీలకు 27% మాత్రమే రిజర్వేషన్ కల్పించడంతో విద్యాసంస్థలు, ప్రభుత్వ ఉద్యోగాలు, ఉపాధి, రాజకీయ పదవులలో అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల రిజర్వేషన్లు 52 శాతం కి పెంచినప్పుడే వారికి పూర్తి న్యాయం జరుగుతుందని అన్నారు. బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ పెగ్గం ప్రసాద్ రావు మాట్లాడుతూ రాజకీయ పార్టీలు బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నాయని, వారి అభివృద్ధికి పాటుపడుతున్నట్లు కల్లబొల్లి మాయమాటలతో ఎప్పటికప్పుడు మభ్యపెడుతున్నాయన్నారు. జనాభా ఆధారంగా బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు కల్పించినప్పుడే వారికి సరైన న్యాయం జరుగుతుందన్నారు. బందరు నియోజకవర్గ అధ్యక్షులు సౌడాడ బాలాజీ, పెడన నియోజకవర్గం అధ్యక్షులు ఈడే కాశీ విశ్వేశ్వరరావు, గుడివాడ నియోజకవర్గం అధ్యక్షులు గుడివాడ బోసు, మచిలీపట్నం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు బొమ్మిడి విజయ్, యూత్ వింగ్ నరసింహ, పలువురు బిఎస్పి , బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే ధన్య జీవి -ఎస్పీ గంగాధరరావు

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, మచిలీపట్నం, ఏప్రిల్,11**


ప్రజలలో అనాదిగా పాతుకుపోయిన వివక్షలను నిర్మూలింటానికి మహాత్మా పూలే తన జీవితాన్ని త్యాగం చేశారని కృష్ణజిల్లా ఎస్పీ గంగాధరరావు కొనియాడారు. కృష్ణాజిల్లా పోలీస్ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మహాత్మా పూలే చిత్రపటానికి అంజలి ఘటించి జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామాజిక తత్వవేత్తగా సమాజంలో అనేక మార్గాల్లో ప్రజలను చైతన్యం చేశారని, మహిళా విద్యా ప్రాముఖ్యత గూర్చి తెలియజేస్తూ, వితంతు పునర్వివాహం గురించి ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చారన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి సాధికారత కోసం ఎనలేని కృషి చేసిన మహానీయుడని, ప్రపంచానికి జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శమన్నారు. దీనబంధు అనే పత్రిక ద్వారా పేదలు, కార్మికుల సమస్యలు సమాజానికి తెలిసేలా చేస్తూ వారి అభివృద్ధికి కృషి చేశారన్నారు. అణగారిన వర్గాల అభ్యుదయానికి ఆయన చేసిన పోరాటం, విద్యా హక్కు కోసం చేసిన ఉద్యమం దేశ చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు. మహిళలకు, దళితులకు విద్య అందించే దిశగా మొదటి పాఠశాలను స్థాపించిన మహానుభావుడిగా పూలే కీర్తి చిరస్మరణీయం అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను



స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు సమాజ స్థాపనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వీవీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులతో జర్నలిజాన్ని అణచివేయలేరు..!

### సాక్షి ఎడిటర్ పై పెట్టిన కేసును ఖండించిన ఏపీయూడబ్ల్యూజే



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,మచిలీపట్నం, ఏప్రిల్, 11:**

పత్రికా స్వేచ్ఛను హరించి అక్రమ కేసులతో జర్నలిజాన్ని అణచివేయలేరని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా కన్వీనర్ చలమలశెట్టి రమేష్ బాబు అన్నారు. సాక్షి ఎడిటర్ ఆర్ ధనుంజయ రెడ్డితో పాటు ఇతర పాత్రికేయులపై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీకి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకి వారిదిగా పనిచేసే పత్రిక రంగాన్ని అక్రమ కేసులతో అణచివేయాలనుకోవడం అవివేకమన్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాన్ని పత్రికల ద్వారా ప్రజలకు తెలియజేసే భావ స్వేచ్ఛ పాత్రికేయులకు ఉందన్నారు. ధనుంజయ రెడ్డి పై బనాయించిన అక్రమ కేసును కూటమి ప్రభుత్వం వ్యక్తిగత విరోధంతో చేపట్టిన చర్యగా భావిస్తున్నామన్నారు. ధనుంజయ రెడ్డి పై పెట్టిన కేసుతో పత్రికా స్వేచ్ఛను ప్రభుత్వం అణచివేసే ప్రయత్నం చేస్తుందన్నారు. పత్రికల్లో తప్పును తప్పుగా చూపిస్తే తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టాలని చూడడం సహేతుకం కాదన్నారు. జర్నలిజంపై ఉక్కుపాదం మోపాలని చూడడం అవివేకమన్నారు. ధనుంజయ రెడ్డితో పాటు ఇతర జర్నలిస్టులపై పెట్టిన తప్పుడు కేసును పోలీసులు వెంటనే ఒక సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కృష్ణాజిల్లా ఉపాధ్యక్షుడు పైడిపాముల అశోక్ కుమార్ మాట్లాడుతూ జర్నలిజాన్ని అణిచివేంచేందుకు ప్రయత్నించడం అవివేకమన్నారు. జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టి పత్రిక రంగాన్ని అవమానించడం మంచి విధానం కాదన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నారగాని గంగాధర్, ఎస్కే సలీం, కౌసర్, విజయ్, మనోజ్, షరీఫ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రజలకు శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి శుభా కాంక్షలు

### రాష్ట్ర మాజీ సైనిక సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 11:**

ప్రముఖ సంఘ సంస్కర్త, బడుగు బలహీన వర్గాల దీనజన భాందవుడు, కుల నిర్మూలన పోరాట యోధుడు ముఖ్యంగా మహిళాభ్యుదయం కోసం పాటుబడిన కృషీవలుడు స్వర్గీయ జ్యోతిరావు పూలే గారి జయంతి సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం తరుపున జ్యోతిరావు పూలే మరియు వారి ధర్మపత్ని సావిత్రీబాయి పూలే ల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించిన రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, బాపట్ల జాయింట్ సెక్రటరీ ఆసోది రామకృష్ణా రెడ్డి, సీనియర్ మాజీ సైనికులు కృష్ణా రావు, పసుపులేటి ప్రసాద్, వల్లూరి భావన్నారాయణ, రుక్మధరారావు, డి వెంకటేశ్వర్లు, పర్వత రెడ్డి రామాంజనేయులు, కోకి ధర్మా రెడ్డి మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

## జ్యోతిబా పూలే కు భారతరత్న ప్రకటించాల మేధ శ్రీనివాసరావు



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 11**

మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు శుక్రవారం నాడు సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా శాఖ కార్యాలయము (మేధ కాలేజీ ప్రాంగణము) నందు జరుపుకొనబడినవి. అతిథులు అంజుమన్ కమిటీ బాపట్ల అధ్యక్షులు అబ్దుల్ రహీం జానీ స్థానిక విలియం బూత్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దాసరి శ్యామ్ లివింగ్ స్టన్ లు జ్యోతిబాపూలే పటానికి పూల మాలలు అలంకరించి తదుపరి కేకు కోయడం జరిగింది రహీం జానీ మాట్లాడుతూ జ్యోతి బా పూలే ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపారని ఈ సందర్భంగా చల్లని నీటిని ఉచితంగా పంపిణీ చేసే చలి వేంద్రం నిర్వహిస్తూ ఎంతో సేవ చేస్తున్నారని కొనియాడారు ప్రిన్సిపాల్ శ్యామ్ లివింగ్ స్టన్ తన సందేశంలో సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా శాఖ అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్నన పొందు తున్నదని అభినందించారు ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు మేధ శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వతంత్రానికి పూర్వము భారతదేశంలో బీసీ బడుగు బలహీన మైనారిటీ వర్గాలకు చదువు ఆమడ దూరంలో ఉన్న పరిస్థితులలో పూలే దంపతులు ఎన్నో అవమానాలు ఎదుర్కొని బలహీన వర్గాలను విద్యావంతులుగా చేయుటలో సఫలీకృతులయ్యారు తదుపరి ప్రపంచ మేధావి అంబేద్కర్ వారి వారసత్వాన్ని కొనసాగిస్తూ బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అనేక చర్యలు అతి ముఖ్యమైన ఓటు హక్కు సాధించిపెట్టారు. కానీ చరిత్రలో పూలే దంపతుల సేవా కార్యక్రమాలు వారి అకుంఠిత దీక్ష తదితరు వివరాలు గురించి చాలా తక్కువగా లభించుట గమనించవలసిన విషయం ఇప్పటికైనా ప్రభుత్వాలు మేల్కొని పూలే దంపతులకు భారతరత్న ప్రకటించాలని డిమాండ్ చేయటం జరుగుతుంది అని తెలియజేశారు. వేడుకలు అనంతరము సుమారు 500 మందికి చల్లని మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అంజు మన్ కమిటీ ఉపాధ్యక్షులు బాజీ వలి కార్యదర్శి అబ్దుల్ కరీం వేము విల్సన్ సమాజవాది పార్టీ నాయకులు మోర్ల చిన్న వెంకటేశ్వరరావు కాంద్రు శరత్ కుమార్ లంబు సాంబయ్య యాదవ్ బోయిన సూరిబాబు యాదవ్ బసవయ్య ఎల్ఐసి ప్రసాద్ రావు గండికోట వెంకట్రావు ఎం మరియ బాబు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా బి.సి.జన గణన జరిపించడమే మహాత్మా జ్యోతి రావు పూలే కు అందించే నిజమైన జయంతి కానుక

## చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 11 :**

చిలకలూరిపేట : బలహీన వర్గాల కులగణన జరిపి జనాభా దామాషా ప్రకారం ప్రభుత్వ ఫలాలు ఫలితాలు నిష్పాక్షికంగా అందించడమే మహాత్మ జ్యోతిరావు పూలే కి మనమందించే నిజమైన జయంతి కానుక అని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ మాజీ కార్యదర్శి సీనియర్ బీ.సీ నాయకులు ఉప్పుటూరి అనిల్ కుమార్ అధ్యక్షతన ఈరోజు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. అనంతరం గడియార స్తంభం సెంటర్లో గల పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి జయంతి జేజేలు పలికారు. ఈ సందర్భంగా ఉప్పుటూరి అనిల్ కుమార్ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో మెజారిటీ ప్రజలు బలహీన వర్గాలకు చెందిన వారైనప్పటికీ ప్రభుత్వ ఫలాలు ఫలితాలలో సరైన న్యాయం, సమన్యాయం జరగటం లేదని అందుకు కారణం కులగణన జరగకపోవడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ మాట్లాడుతూ 52 శాతానికి పైగా ఉన్న బీసీలకు అన్ని విషయాలలో అన్యాయమే జరుగుతుందని దానికి పరిష్కార మార్గం బిసి జనగణన చేపట్టడం ఒక్కటే మార్గమని రాహుల్ గాంధీ భావించి బిసి కులగణన కోసం ఓబీసీ ప్రధాని అని చెప్పుకునే నరేంద్ర మోడీ మీద పోరాటం చేస్తున్నారని అన్నారు. దేశభక్తితో జనగణమన పాడే ప్రతి భారతీయుడు రాహుల్ గాంధీ నాయకత్వంలో కులగణన కోసం పోరాడాలని రాధాకృష్ణ పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ ల కులగణన జరిపి వారి ప్రయోజనాలు కాపాడుతున్నట్లే ఓబీసీ కులగణన కూడా చేపట్టి వారికి కూడా సామాజిక న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఓబీసీ కులగణన చేపట్టడంలో అభ్యంతరం ఏమిటో తెలియజెప్పాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఎన్డీఏ కూటమి పాలకులను రాహుల్ గాంధీ ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పలేక తప్పించుకుంటున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో రాహుల్ గాంధీ ఆదేశం మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన చేపట్టి అన్ని వర్గాలకు జనాభా ప్రాతిపదికన న్యాయం చేసే ప్రయత్నం చేసి దేశానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా బి.సి జనగణన చేపట్టి ఓబీసీ వర్గాలకు న్యాయం చేయాలని కేవలం జయంతి రోజు విగ్రహాలకు పూలమాలలు వేయడం జేజేలు పలకడంతో పూలే గారి ఆత్మ శాంతించదని అన్నారు. పూలే ఏ వర్గాల సంక్షేమం కోసం, అభ్యుదయం కోసం పోరాడారో ఆ వర్గాలకు న్యాయం చేయడమే వారి కందించే ఘనమైన నిజమైన నివాళి అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ సెల్ కార్యదర్శి షేక్ నసురుద్దీన్



పల్నాడు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చే రెడ్డి శ్రీరామిరెడ్డి చిలకలూరిపేట రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మద్దాలి శ్రీనివాసరావు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాటూరి కోటేశ్వరరావు యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కారుచోల స్వప్న కుమార్ చిలకలూరిపేట మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు షేక్ ఖాజాబుడే బీసీ నాయకులు కొండెబోయిన శ్రీనివాసరావు మేకపోతుల రవి అన్నపురెడ్డి వెంకటేశ్వర్లు మార్టూరు శ్రీనివాసరావు కుంచాల ఆంజనేయులు, కోవూరి రాజా, నాయి బ్రాహ్మణ సంఘం నాయకుడు ఏడు కొండలు పెదలంక వెంకటేశ్వర్లు కాళంగి శ్రీనివాసరావు మదర్ తెరిసా ఆటో రిక్షా యూనియన్ నాయకులు రాజు వారి మిత్ర బృందం, కాంగ్రెస్ పార్టీ నాయకులు యప్పాల అంజిరెడ్డి మిరియాల వెంకటరత్నం దాసరి శ్యాంబాబు, రెడ్డెం నర్సిరెడ్డి మైనారిటీ నాయకులు షేక్ , షేక్ మహమ్మద్ రఫీ, షేక్ షేర్ హసన్ షేక్ బుడ్లే సాహెబ్ సయ్యద్ ఖాజా, జంగాలపల్లి రామకృష్ణ డి పుల్లయ్య పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# పూలేకు మున్సిపల్ ఛైర్మన్ నివాళి



**చీరాల,పెన్ పవర్,ఏప్రిల్ 11**

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా చీరాల మున్సిపాలిటీలో మున్సిపల్ ఛైర్మన్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గవర్నర్‌కు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్,ఎస్పీ







**చీరాల,పెన్ పవర్,ఏప్రిల్ 11**

జిల్లాలో పర్యటన నిమిత్తం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ శుక్రవారం చీరాల మండలం వాడరేవుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకట మురళి, ఎస్పీ తుషార్ డూడీ, చీరాల ఆర్డీవో చంద్రశేఖర నాయుడు ఆయనకు పుష్పగుచ్చాలిచ్చి స్వాగతం పలికారు. జిల్లాకు సంబంధించిన విషయాలపై గవర్నర్ వారితో కాసేపు మాట్లాడారు. పాలన పారదర్శకంగా, ప్రజాహితంగా ఉండేలా చూసుకోవాలని గవర్నర్ నజీర్ అధికార యంత్రాగానికి సూచించారు.

# పూలే జీవితం స్ఫూర్తిదాయకంగా: సీఐ





**చీరాల,పెన్ పవర్,ఏప్రిల్ 11**

అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనకు జ్యోతిరావు పూలే విశేష కృషి చేశారని చీరాల వన్ టౌన్ సీఐ సుబ్బారావు తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా చీరాల గడియార స్తంభం సెంటర్లోని పూలే విగ్రహానికి సుబ్బారావు పూలమాలలు వేసి నివళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజ్యలక్ష్మి, ట్రాఫిక్ ఎస్సై పవన్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**చీరాల,పెన్ పవర్,ఏప్రిల్ 11**


మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా చీరాల తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో గోపికృష్ణ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# సమాజంలోని పీడిత,అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే- మంత్రి గొట్టిపాటి రవికుమార్

**పెన్ పవర్, ఏప్రిల్ 11, అద్దంకి:**

బల్లికురవ సామాజిక సంస్కరణలకు నాంది పలికిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కొనియాడారు. శుక్రవారం నియోజకవర్గంలోని లోని మండల కేంద్రమైన బల్లికురవ లో కూటమి నేతలతో కలసి జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. స్త్రీల అభ్యున్నతికి, స్త్రీ విద్యకు పూలే కృషిచేశారని తెలిపారు. తొలి బాలికల పాఠశాలను ప్రారంభించిన విద్యావేత్త పూలే అని అభివర్ణించారు. సమ సమాజ స్థాపనే జ్యోతిరావు పూలే లక్ష్యమని.స్త్రీ విద్య కోసం పోరాడిన గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని ఉద్ఘాటించారు. సమ సమాజ నిర్మాణంలో జ్యోతిరావు పూలే కీలక పాత్ర పోషించారని. మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు.పూలే ఆశయ సాధనకు కృషి చేయడమే మనం అర్పించే ఘన నివాళి అని అన్నారు. ఆయన ఆశ యాలను ముఖ్యమంత్రి చంద్రబాబు పుణికిపుచ్చుకున్నారన్నారు. ఆయన బాటలో పయనిస్తూ పేదరికం లేని సమాజ నిర్మాణం కోసం పి4 విధానాన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో కనీసం 20శాతం



(30లక్షల) కుటుంబాలను పేదరికం నుండి గట్టెక్కించాలనే లక్ష్య సాధన దిశగా ముందుకు ప్రణాళికలు రూపొందించారన్నారు. సమాజంలో ఉన్నత శిఖరాలకు చేరుకున్న ధనవంతులు, దాతృత్వం కలిగిన వారి సాయంతో పేదలు సామాజికంగా, ఆర్థికంగా ఎదగడానికి ఉపకరించేలా ప్రోత్సహిస్తున్నారని. పేదరిక నిర్మూలనకు ఇది ఓ చక్కటి ఆదర్శవంతమైన కార్యక్రమమని మంత్రి గొట్టిపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులతో పాటు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో ఇచ్చిన హామీ అమలు చెయ్యండి

### భవన నిర్మాణ సంక్షేమ సంఘంను కూటమి ప్రభుత్వం తక్షణమే పునరుద్ధరించాలి.
### ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఆయాల సమస్యలు పరిష్కరించాలి.
### మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ జీతాలు తక్షణమే చెల్లించాలి.







**చీరాల, పెన్ పవర్, ఏప్రిల్ 11**

భవన నిర్మాణ సంక్షేమ సంఘం బోర్డును ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం తక్షణమే పునరుద్ధరించాలని ఏఐటీయూసీ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ అన్నారు. శుక్రవారం చీరాల ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో ఏఐటీయూసీ చీరాల నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ ఏఐటీయూసీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని అన్నారు. ఇప్పటికే ఏఐటీయూసీ పోరాటాలతో ఎన్నో విజయాలు సాధించామని ఇప్పటికీ ప్రజల పక్షాన పోరాడుతూ కార్మికులకు అండగా ఏఐటీయూసీ నిలబడుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిపక్ష హోదాలో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చిందని అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నప్పటికి నేటి ఇచ్చిన హామీ నెరవేర్చలేదని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల 48000 అప్లికేషన్ లు పెండింగ్ లో వున్నాయని ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ బోర్డును పునరుద్ధరించి పెండింగ్ అప్లికేషన్లను క్లెయిమ్ చెయ్యాలని అన్నారు. నియోజకవర్గంలో ఇళ్ళు లేని పేదలకు ఇంటి స్థలం మంజూరు చేయాలని పేదలకు ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక సహకారం పెరిగిన ధరలతో సరిపోవడం లేదని ఐదు లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెళ్ళిళ్ళు అయ్యి రేషన్ కార్డులు లేని పేదలకు నూతనంగా రేషన్ కార్డులు మంజూరు చేయాలని ఇప్పటికే కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది గడిచిందని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు జీతాలు తక్షణమే విడుదల చెయ్యాలని ఇప్పటికే ఆరు నెలల జీతాలు పెండింగ్ లో పెట్టీ తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పని చేసే ఆయల సమస్యలు పరిష్కరించాలని జీతాలు సక్రమంగా అందించాలని అన్నారు. అనంతరం భవన నిర్మాణ సంక్షేమ సంఘం పునరుద్ధరించే వరకు పోరాడాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ చీరాల నియోజకవర్గ అధ్యక్షులు దేవతోటి నాగేశ్వరరావు, కార్యదర్శి బాసి పైడయ్య, సీపీఐ సీనియర్ నాయకులు మేడ వెంకట్రావు,సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి చిరమల ప్రకాష్,మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం నాయకురాలు జొన్నాదుల భారతి,సివిల్ సప్లయర్స్ యూనియన్ నాయకులు రమణయ్య,శాంతి,రుతుమ్మ, వీరమ్మ ఆటో వర్కర్స్ యూనియన్ ప్రసిడెంట్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన తెలుగుదేశం పార్టీ నాయకులు



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 11**

చిలకలూరిపేట: పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయలో బీ.సీ సెల్ అధ్యక్షులు తన్నీరు పుల్లారావు ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే గా సమాజంలో అణగారినవర్గాలకు, మహిళలకు విద్యను బోధించి వారి అభ్యున్నతికి బాటలు వేశారు, రానున్న రోజుల్లో కూడా వారి స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్ళాలి అనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కరిముల్ల, భీమవరపు సుబ్బారావు, మద్దిబోయిన శివ, తుపాకుల అప్పారావు , కందుల వెంకట రమణ, చింతకాయల కోటేశ్వరరావు, కంచర్ల శ్రీనివాసరావు , కొండా శ్రీనివాసరావు, పఠాన్ సమద్ , ముద్దమాల రవి, మురుకొండా మల్లి బాబు, పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 11 :**



పట్టణంలో బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా పేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీమంత్రి విడదల రజిని ఆదేశానుసారం, బీసీ నాయకుడు,పల్నాడు జిల్లా యూత్ అధ్యక్షుడు,మరియు పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గడియార స్తంభం సెంటర్ నందు గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే వారి గొప్పతనం గురించి వివరించారు. అలానే బడుగు బలహీన వర్గాలు అప్పటినుంచి అనగారిన వర్గాలు గానే ఉంటున్నారని వారిని రాజకీయంగా ముందుకు తీసుకు వెళ్లాలని, వారిపై జరుగుతున్న దాడులను అరికట్టాలని తెలియజేశారు. అలానే రానున్న కాలంలో బీసీలంతా ఐకమత్యంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ దరియావలి,మాజీ కౌన్సిలర్ సాపాసైదావలి,జాన్,రాజేష్,బొప్పిడి శంకర్,బండారు జయ, ,మాజీ సొసైటీ ఛైర్మన్ కొండవీటి ఆంజనేయులు, అలా శివ గోపి జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి, బీసీ నాయకులు సాయి,మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే 199 వ జయంతి వేడుకలు






**పెన్ పవర్, ఏప్రిల్ 11, అద్దంకి**

నియోజకవర్గ కేంద్రమైన అద్దంకిలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . బహుజన సమాజ్ పార్టీ అద్దంకి నియోజకవర్గం అధ్యక్షులు మంద జోసెఫ్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి బాబురావు , ఈ ఎల్ డి ప్రసాద్ , మన్నం కోటేశ్వరరావు, పాస్టర్ భాస్కర్ రావు , పాస్టర్ రామారావు , పాస్టర్ రమేష్ గాంధీ , రమేష్, విజయ్ కుమార్, పెయింటర్, మరియు తదితరులు పాల్గొన్నారు. మక్కెనవారిపాలెం హైస్కూల్లో, నియోజకవర్గంలోని సంతమాగులూరు మండలం కామేపల్లి మక్కినవారిపాలెం ఏల్చూరు గ్రామాలలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వేమవరపు కోటేశ్వరరావు, రెండవ విద్యాశాఖ అధికారి డి దినేష్, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు సన్నె బోయిన గురుబ్రహ్మం,బిఎస్పి అద్దంకి నియోజకవర్గం అధ్యక్షులు మంద జోసెఫ్, జ్యోతి రమేష్, ఉపాధ్యాయులు నరేంద్ర కుమార్, పాత్రికేయులు అంగలకుదుటి కోటేశ్వరరావు బలుపునూరి కృష్ణారెడ్డి ఆంజనేయులు కొండలు , తదితరులు పాల్గొన్నారు.

## బైక్ దొంగతనం కేసులో ముద్దాయి అరెస్ట్....

**17బైక్ లను స్వాధీనం..**

**మీడియాతో మాట్లాడిన అర్బన్ సీఐ పి.రమేష్...**





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 11 :**

చిలకలూరిపేట : విలశాలకు అలవాటు పడి చెడు వ్యసనాలుకు బానిసై నిత్యం చోరీలకు పాలడుతూ, బైకులను దొంగాలిస్తున్నా అంతరాష్ట్ర దొంగను చిలకలూరిపేట అర్బన్ పోలీస్లు వల పన్నిపట్టుకున్నారు.మొత్తం 17బైక్ లను స్వాధీనం చేసుకున్నారు.ఈ విషయం పై చిలకలూరిపేట అర్బన్ పోలీస్ స్టేషన్లో సీ.ఐ రమేష్ మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు.రాష్టం లోని గుంటూరు, చిలకలూరిపేట, నరసరావుపేట,విజయవాడ, విశాఖపట్నం,నెల్లూరు జిల్లా లలోని నగరాల్లో బైక్ లు చోరీలు చేసినట్లు సీఐ రమేష్ తెలిపారు.గుంటూరు లో 7,నరసరావుపేటలో 5, చిలకలూరిపేట లో మరొక 5 బైక్ లను, చోరికి గుర్రైయ్యాయని,వాటిని స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు.చిలకలూరిపేట పట్టణంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఏసు అనే వ్యక్తి ని అదుపులో కి తీసుకొని అతని వద్ద నుంచి 17బైక్ లు స్వాధీనం చేసుకున్నామని అన్నారు. వీటి విలువ 24 లక్షలు వరకు ఉంటుంది ని వివరాలు వెల్లడించారు. నిందితుడు ఏసు అరస్ట్ చేసి కోర్టు లో హాజరు పరుస్తామని సి ఐ పి.రమేష్ తెలిపారు.

## వైద్య వృత్తి చాలా పవిత్రమైనదని జనసేన పార్టీ సమన్వయకర్త తోట రాజ రమేష్



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 11 :**

చిలకలూరిపేట: పట్టణంలోని సుబ్బయ్య తోట నందు డాక్టర్ ఉమాస్ హోమియో క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై రాజా రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిలకలూరిపేట ప్రజలకు హోమియో వైద్య సేవలు అందించటానికి డాక్టర్ ఉమాదేవి పట్టణంలో హాస్పిటల్ ను ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో హోమియో వైద్యులు చుక్క రత్న మన్మోహన్ , ఓవి రమణ, ఏవిపి యాక్సిస్ బ్యాంక్, గుంటూరు-ఒంగోల్ క్లస్టర్, లీల హరికృష్ణ పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రిని కలసిన డాక్టర్ గీత

**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 11**

రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యురాలు డాక్టర్ స్వర్ణ గీత శుక్రవారం నాడు కలిశారు రాష్ట్ర మంత్రి సత్య కుమార్ ఒంగోలు రిమ్స్ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన యాంజియోగ్రామ్ మిషన్ ను ప్రారంభించేందుకు విచ్చేశారు ఈ సందర్భంగా డాక్టర్ స్వర్ణ గీత మంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ డాక్టర్ స్వర్ణ గీతతో ఆప్యాయంగా మాట్లాడి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో పొదిలి పట్టణ తెలుగుదేశం మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఖాసిం, కంచర్ల శ్రీనివాసులు, పివి సురేష్ బాబు, చల్ల హరి తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

**పొగాకు బోర్డు చైర్మన్ను విన్నవించిన**

***జిల్లా బిజెపి నాయకులు చంద్రశేఖర్***

**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 11**

పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని పొగాకు బోర్డు చైర్మన్ యశ్వంత్ కుమార్ కు జిల్లా బిజెపి కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ కోరారు శుక్రవారం నాడు పొదిలి పొగాకు బోర్డులో చైర్మన్ యశ్వంత్ కుమార్ ను ఆయన కలసి ఈ మేరకు విన్నవించారు అలాగే రైతుల సమస్యలను చంద్రశేఖర్ పొగాకు బోర్డు చైర్మన్ యశ్వంత్ కుమార్ దృష్టికి తీసుకుని వెళ్లారు జిల్లాలోనే వెనుకబడిన ప్రాంతం అయినా పొదిలి ప్రాంతంలో రైతాంగం కేవలం వర్షాధారంపైనే ఆధారపడి వ్యవసాయం చేస్తుంటారని ఆయన చెప్పారు ఏడాది పొగాకు పంట పండించేందుకు రైతు లు ఎన్నో వయ ప్రయాసలు పడ్డారని చంద్రశేఖర్ బోర్డు చైర్మన్ యశ్వంత్ కుమార్ కు తెలిపారు.

## కవిత వెంటనే పవన్ కళ్యాణ్కు బహిరంగ క్షమాపణ చెప్పాలి

**జైలుకి వెళ్లిన వాళ్ళు కూడా నీతులు చెబుతున్నారు**

**కవితకు పవన్ కళ్యాణ్ పేరు ఉచ్చరించే అర్హత కవితకు లేదు**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 11 :**

చిలకలూరిపేట : ఒకే గూటి పక్షులు ఒకేలా వ్యవహరిస్తాయనటానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్పై బీఆర్ ఎస్ నాయకురాలు కల్వకుంట కవిత చేసిన వాఖ్యలే నిదర్శనమని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ జైలు కెళ్లి బెయిల్పై వచ్చిన వైసీసీ అధినేత జగన్కు, లిక్కర్ స్కామ్లో జైలులో ఉండి వచ్చిన కవిత కితాబు ఇవ్వడం వరకు బాగానే ఉందని, ఇదే సమయంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్పై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ అధినేత పవన్ కళ్యాణ్ మహిళలకు ఇచ్చే గౌరవం రీత్యా కవిత విషయంలో జనసైనికులు సంయమనం పాటిస్తున్నారని వెల్లడించారు. కవిత వెంటనే పవన్కళ్యాణ్ కు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

**కవితకు పవన్ కళ్యాణ్ పేరెత్తే అర్హత లేదు..**

జనసేన పార్టీ సుదీర్ఘ ప్రయణంలో సాహసాలు, పోరాటాలు, త్యాగాలతో నిండి ఉందని, ఎన్ని రకాలుగా ఇబ్బందులుకు గురి చేసినా తొలకని, బెదరని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పోరాట పటిమ ఇమిడి ఉందని వివరించారు. పవన్ కళ్యాణ్ తాను నమ్మిన ఆశయాన్ని ఆచరిస్తూ, రాజకీయాల్లో నూతన వరవడిని ప్రవేశపెట్టారని, నిత్యం జనసైనికులను క్షమశిక్షణ గలిగిన సైనికుల్లా తయారు చేశారని చెప్పారు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవిస్తూ, మహనీయుల అడుగుజాడల్లో నడుస్తూ, జనసైనికులను నడిపిస్తూ దేశంలోనే కొత్త చరిత్ర సృష్టించారని వెల్లడించారు.జనసేన అధినేత పవన్కళ్యాణ్ దమ్మున రాజకీయ నేత అని, అందుకే తాము నమ్మిన సిద్ధాంతాన్ని, ఆశయాలను బహూటంగా చెబుతున్నారని బాలాజి వెల్లడించారు. ప్రజల కోసం, ప్రజల సమస్యల సాధన కోసం అనునిత్యం పాటుపడుతున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ కూతురిగా వారసత్వ రాజకీయాలతో నెట్టుకొస్తున్న కవిత.. తండ్రి వారసత్వంలో ప్రజలు తిరస్కరించిన జగన్ను పొగుడుతారని, పవన్ కళ్యాణ్ పేరెత్తే అర్హత కూడా కవితకు లేదన్నారు. రాజకీయల్లో తీవ్ర అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కవిత, నిత్యం ప్రజలతో మమేకమై ప్రజా సేవలో తీరకలేకుండా ఉన్న పవన్కళ్యాణ్ను విమర్శించే అర్హత ఉందా అని ప్రశ్నించారు.

## వంచన పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే..



**కావలి పెన్ పవర్- ఏప్రిల్11**

2019-24 లో జరిగిన పాలన వివరిస్తూ స్పెక్ట్రమ్ పబ్లిషర్స్ అధినేత మోహన్ నాయుడు ఆధ్వర్యంలో సామాజిక వేత్త, పాత్రికేయులు డాక్టర్ డి. ఉదయ కుమార్ రచించిన వంచన (2019-24)పుస్తకాన్ని కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ గత ఐదేళ్ల పాలనలో అరాచకాలు, దోపిడీలకు అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. ప్రశ్నించిన వారిపై దాడులు జరిగాయని, విధ్వంసాలు సృష్టించారని తెలిపారు. వీటన్నింటిని రచయిత ఈ పుస్తకంలో పొందుపరిచారని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి దిశగా రాష్ట్రం దూసుకు పోతుందన్నారు. పుస్తక రచయిత మాట్లాడుతూ మొదటి కాపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు అందజేయడం జరిగిందని, రెండవ కాపీని కావలి లో ఆవిష్కరించడం జరిగిందని, ఈ పుస్తకాల ముద్రణకు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి ఆర్థిక సహకారం అందించడం జరిగిందని తెలిపారు. అనంతరం పార్టీ కార్యాలయంలో పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, గుంటుపల్లి శ్రీదేవి చౌదరి, మలిశెట్టి వెంకటేశ్వర్లు, తిరివీధి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## చెత్త సేకరణ పై ప్రజలకు అవగాహన కల్పించిన ఎంపీడీవో



**కావలి రూరల్ - పెన్ పవర్ ఏప్రిల్ 11**

ఇంటి నుండి చెత్త సేకరణ విషయంలో ప్రజలు మరింత అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవి తెలిపారు. కావలి మండల పరిధిలోని మున్నంగి దీన్నే పంచాయితీలో శుక్రవారం పంచాయితీ కార్యదర్శి డి.గిత ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి చెత్తను సేకరించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయితీలో చెత్త రహిత గ్రామాలుగా తీర్చి దిద్దటమే ప్రభుత్వయొక్క లక్ష్యమని అందులో బాగాంగానే ఈ రోజు మున్నంగి దీన్నే గ్రామంలో ఇంటింటికి తిరిగి చెత్తను సేకరించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. తడి చెత్త ,పొడి చెత్త, వేరువేరుగా ప్రతిరోజు ఇంటి వద్దకు వచ్చే పంచాయితీ గ్రీన్ అంబాసిడర్లకి అందజేయాలని సూచించారు తద్వారా మన గ్రామాలను స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ విస్తరణ అధికారి ఎస్కే అబ్దుల్ సమద్ పంచాయతీ కార్యదర్శి డి. గీత గ్రీన్ అంబాసిడర్లు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో అన్నదాతకు భారీగా నష్టం

**కష్టాల్లో ఉన్న రైతుకు అండగా ఉంటాం సోమిరెడ్డి**



**బ్యూరో రిపోటర్ పెన్ పవర్ నెల్లూరు - ఏప్రిల్ 11**

వెంకటాచలం మండలం ఇస్కపాళెం, ఈదగాలి, తాటిపర్తిపాళెం, పూడిపర్తి గ్రామాల్లో తడిచిన ధాన్యాన్ని శుక్రవారం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పరిశీలించి రైతులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న రాత్రి కురిసిన అకాల వర్షానికి కళ్లాల్లో ఆరబెట్టిన ధాన్యం తడిచిపోవడానికి భాదాకరం అన్నారు. ఒక్కో గ్రామంలో వేలాది పుట్లు తడిచిపోయాయి అని ఇప్పుడు ఆ ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి రైతులకు ఖర్చులు రెట్టింపవుతున్నాయి అని ధాన్యం కూడా రంగుమారి తక్కువ ధరకు అడిగే అవకాశం ఉంది అన్నారు. ఈ క్రమంలో సమస్యను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగేలా చూస్తాం అన్నారు.

## పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన తహసిల్దార్



**కావలి రూరల్- పెన్ పవర్ ఏప్రిల్ 11**

మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం జ్యోతిరావు పూలే చిత్రపటానికి తాహసిల్దార్ పి. శ్రవణ్ కుమార్ పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి, మహిళ అభ్యున్నతికి, అంటరానితనం రూపుమాపేందుకు నిరంతరం పోరాడిన యోధుడు జ్యోతిరావు పూలే అన్నారు. ఆయన ఆశయాలు కొనసాగిద్దామని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఉద్యోగులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన సోమిరెడ్డి

**బ్యూరో రిపోర్టర్ పెన్ పవర్ నెల్లూరు- ఏప్రిల్ 11**

జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్భంగా నెల్లూరు మినీ బైపాసురోడ్డులోని ఆయన విగ్రహానికి శుక్రవారం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ణ, కుల, లింగ వివక్షపై పోరాటం చేపట్టి ప్రజలను చైతన్యవంతం చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అన్నారు. ఆయన జయంతి సందర్భంగా సమాజానికి జ్యోతిరావు పూలే అందించిన సేవలను అందరం స్మరించుకుందాం అన్నారు.